బ్యాంకు సభ్యుల సంక్షేమమే విశాఖపట్నం కోపరటివ్ బ్యాంక్ లక్ష్యం

చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు



విశాలాంధ్ర - గాజువాక : సభ్యుల సంక్షేమమే విశాఖపట్నం కోపరటివ్ బ్యాంక్ లక్ష్యం అని చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. సోమవారం విశాఖపట్నం కోపరటివ్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం స్టానిక అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాఘవేద్రరావు మాట్లాడుతూ సామాన్య ప్రజలు కోసం మన సంస్థ ఉందని సభ్యులకు సేవలు అందించడంలో విశాఖపట్నం కోపరటివ్ బ్యాంక్ ముందు ఉంటుంది అన్నారు. సభ్యుల సేవలో బ్యాంకు ఎప్పుడు ముందువరుసలో నిలుస్తుంది అని చెప్పారు. 20 సంవత్సరాల ముందు విశాఖపట్నం కోపరటివ్ బ్యాంక్ ప్రారంభం అయింది బ్యాంకులో 407.45 డిపాజిట్లు, 185.04 రుణాలు ఉన్నాయి అన్నారు. స్టాలిన్ మాట్లాడుత 100 సంవత్సరాల చరిత్ర కలిగిన బ్యాంక్ ది విశాఖపట్నం కోపరటివ్ బ్యాంక్ అని అన్నారు. పేద ప్రజలుకు అనేక రుణాలు ఇచ్చి వారికి అండగా నిలిచారు అన్నారు. ది విశాఖపట్నం కోపరటివ్ బ్యాంక్ ఆర్బీఐ మార్గదర్శ కాలాను అనుసరిస్తు పని చేస్తున్నాది అన్నారు. జాతీయ బ్యాంకులు కార్పొరేట్ మేనేజ్మెంట్కు థజారీ చేసినా రుణాన్ని మాఫీ చేస్తున్నాయి. కానీ రైతు రుణ మాఫీ చేయటం లేదు. ఇ కార్పొరేటర్ రుణాలు మాఫీ చేయటం వలన 5 లక్షల ఎంఎస్ఎం కంపెనీలు మూసివేసారన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ జేవీ.సత్యాన్నారాయణ మూర్తి, భవాని, జి.భాస్కరరావు, రామచంద్రరాజు, జి.జనార్ధన్, చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ పి.శివప్రకాష్, మేనేజర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవతో మంత్రి అమర్నాథ్ భేటీ

ప్రమాద సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన ఏపీ మంత్రి, అధికారుల బృందం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం మధ్యాహ్నం కటక్ లోని ప్రభుత్వ అతిథి గృహంలో బేటీ అయ్యారు. వీరిద్దరూ ప్రమాద ఘటనపై రెండు రోజుల కిందట జరిగిన రైలు ప్రమాదం దుర్ఘటనపై వీరు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఘటన జరిగిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యల గురించి మంత్రి అమర్నాథ్ కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామని, బంధువుల ఆచూకీ తెలియని వారు, వారి ఫోటోలు నేరుగా కంట్రోల్ రూమ్ కు వాట్సాప్ ద్వారా పంపిస్తే, సదరు వ్యక్తుల సమాచారాన్ని బంధువులకు వీలైనంత త్వరగా అందజేసే ప్రక్రియను చేపట్టామని అమర్నాథ్ మంత్రి అశ్విని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి వైష్ణవ్ గతంలో రైలు ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం రైల్వే శాఖ మాత్రమే కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసేదని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పుడు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడాన్ని తాను తొలిసారిగా వింటున్నానని చెప్పారు. ఇటువంటి సహాయక చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తాను అభినంది స్తున్నానని వైష్ణవ్ చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి తన వెంట ఉన్న అధి కారులను పిలిచి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యలపై వివరాలు నమోదు చేసుకోవాలని అశ్విని సూ చించారు. అలాగే ఘటన జరిగిన వెంటనే ముగ్గురు ఐపీఎస్, ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసి సహాయక చర్యలలో నిమగ్నం చేయడం పట్ల కూడా కేంద్ర మంత్రి అభి నందించారు. ఈ దశలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 342 మంది ప్రయాణికులను స్వల్ప వ్యవధిలోనే గుర్తించామని, చనిపోయిన వ్యక్తిని కూడా గుర్తించి అతని మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించి ఎక్స్గ్రేషియా కూడా ప్రకటించామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సత్వర చర్యలు పట్ల కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యల వలన బాధితులను త్వరితగతిగా గుర్తించడమే కాకుండా, మరణాల సంఖ్యను కూడా తగ్గించడానికి వీలవుతుందని అశ్విని వైష్ణవ్ అభిప్రాయ పడ్డారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రైలు ప్రమాద దుర్ఘటనలో ఆంధ్రప్రదేశ్కు చెందినవారు చాలావరకు సురక్షితంగా బయటపడినట్టు కేంద్ర రైల్వే మంత్రికి చెప్పానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్లలో తమ వారి వివరాలు తెలుసుకునేందుకు పెద్దగా ఎవరూ రానందున క్యాజు వాలిటీస్ పెరిగే అవకాశం లేదని అశ్విని వైష్ణవ్కు వివరించామని అమర్నాథ్ చెప్పారు. అంతకు ముందు రాష్ట్ర మంత్రి అమర్నాథ్ రాష్ట్ర అధికారుల బృందం సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.

టీడీపీ మాజీ మండల అధ్యక్షులు రామునాయుడు మృతి

విశాలాంధ్ర - అనంతగిరి : అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం పెద్దబిడ్డ పంచాయితీ చిమిటి గ్రామంలో మాజీ మండల అధ్యక్షులు సిరగం రామానాయుడు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడపడుతూ విశాఖపట్నం తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ చిమిటి గ్రామంకు చేరుకుని రామానాయుడు భౌతికకాయాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం రామానాయుడు కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని నింపి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి భరోసా ఇచ్చారు మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు జొగులు వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు టీడీపీ సీనియర్ నాయకులు విరమల్లు శివ బిడ్డ లక్ష్మణ్ బిడ్డ దేముడు బిడ్డ చినదేముడు దూరు విరన్నదొర గార దేముడు శెట్టి దేముడు రవీంద్ర కాలరాజు కిరణ్ అరుణ్ ప్రసాద్ బాక నగేష్ పాల్గొన్నారు.

ఓఎస్జి ఫౌండేషన్కి 20 రూపీస్ ఫౌండేషన్ సత్కారం

విశాలాంధ్ర - తగరపువలస : 20 రుపీస్ ఫౌండేషన్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది దీనికి గాను ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ ఓఎస్జీ ఫౌండేషన్ నీ సత్కరించారు అలాగే వేసవికాలంలో రక్త కొరత తక్కువగా ఉంటుందని గమనించిన సమస్త వ్యవస్థాపకుడు భాను నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ యొక్క రక్తదాన శిబిరం ఏర్పాటు చేశానని అదే విధంగా నాతోటి మరికొన్ని స్వచ్ఛంద సంస్థలను పిలిచి నా బాధ్యతగా వారిని సత్కరించుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాను శ్రీకాంత్ శివయ్య బాలాజీ మరియు వారి మిత్రబృందం పాల్గొన్నారు సుమారుగా 40 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారని ఈ రక్తాన్నంత లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ వారు సేకరించి ప్రమాదంలో ఉన్నవారికి గర్భిణీ స్త్రీలకు క్యాన్సర్ పేషెంట్లకు ఉపయోగపడేలాగా శుద్ధిచేసి వారికి అందిస్తున్నామని పేర్కొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేజీల గంజాయితో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు జడ్డంగి ఎస్ఐ తెలిపారు, వీరు విశాఖ జిల్లా నుండి గంజాయిని తీసుకొస్తున్నారని, వాహన తనిఖీ నిర్వహిస్తుండగా పట్టుబడ్డారని తెలిపారు,వీరి వద్దనుండి గంజాయితో వాహనం స్వాధీనం చేసుకొని డిప్యూటీ తహసీల్దార్ సమక్షంలో అరెస్ట్ చేసి అడ్డతీగల కోర్ట్ లో హాజరు పరిచామని,కోర్ట్ వీరికి 15 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - భీమిలి : ఆనందపురం గ్రామంలో శివాలయం కళ్యాణమండపం వద్ద యమ్ వి పి విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో స్త్రీలకు క్యాన్సర్ నిమిత్తం 30 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ 120మందికి బీపీ సుగరు 40మందికి ఈ సి జి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ లావణ్య అసిస్టెంట్ మేనేజర్ శ్యామ్ కుమార్ చెప్పడం జరిగింది. హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సహకారంతో ఉచితంగా 105 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 10 మందికి ఆపరేషన్ పడుతుంది అని నిర్ధారించారు మిగిలిన వారికి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న వృద్ధులు మహిళలు పిల్లలు మొత్తం 300 మందికి పైగా వచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు అదేవిధంగా ఎండ తీవ్ర ఎక్కువగా ఉండడం వల్ల మెడికల్ క్యాంపుకి వచ్చిన గ్రామస్తులకు చలివేంద్రం మజ్జిక కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కొట్యాడ సత్యమూర్తి, షినగం పెద్ద రామారావు, మీసాల పైడిరాజు, కొట్యాడ రెడ్డి బాబు, ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు కుప్ప రాజశేఖర్ ,వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, సెక్రెటరీ ముడసల కార్తీక్, జనరల్ సెక్రెటరీ కుప్ప లోకేష్, ట్రెజరీ కుప్ప రామలక్ష్మి, ఇమంది శ్రీనివాసరావు, అప్పారావు, శ్రీను, సంతోష్, రాజు, గణేష్, ఆనంద్, శ్రీను, రాము, రమణ, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంపై అవగాహన పిల్లలకు అవసరం

విశాలాంధ్ర - నర్సీపట్నం : గ్రంధాలయం, నర్సీపట్నంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం లో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి.ప్రభాకర రావు అనుదిన వ్యాయామం మనకు ఎంత అవసరమో చిన్న చిన్న ఎక్సర్సైసెస్ ద్వారా వివరించారు. భవాని స్పోకెన్ ఇంగ్లీష్ లో ప్రతి దినం మనం మాట్లాడుకునే మాటలు ఎలా వినియోగించాలో నేర్పించారు. ఎం . రాఘవ కుమారి, (హిందీ), హిందీ అక్షరాలు సులభంగా నేర్చుకోవడం, హిందీ దోహాలు (పద్యాలు) గానం చేయడం, పిల్లలకు నేర్పించడం జరిగింది. విశ్రాంత గ్రంధాలయధికారి, గ్రేడ్ -1, జి.మురళీకృష్ణ విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి, ఉత్సాహ పరిచారు. పిల్లలు శ్రద్ధగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంధాలయధికారిని పి.దమయంతి ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పగలు ఉక్కపోతతో విలవిల... మధ్యాహ్నం అకాల వర్షంతో ఉపశమనం

విశాలాంధ్ర - యలమంచిలి : ఎండలు మండి పోతున్నాయి. సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఓవైపు ఉక్కపోత, మరోవైపు వడగాల్పులు.. దెబ్బకు జనం విలవిల లాడిపోతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ వేసవిలో సూర్యుడు మంటలు పుట్టిస్తున్నాడు. గత నాలుగు రోజుల నుంచి యలమంచిలి పట్టణంతో పాటుగా పరిసర ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వడగాడ్పులతో సతమతమవుతున్న ప్రజలకు ఆదివారం మధ్యాహ్నం సుమారు గంటసేపు కురిసిన ఓ మోస్తరు అకాల వర్షం, చల్లని గాలులు కూడా వీయడంతో వేసవి తాపం నుంచి ఉపశమనం పొందినట్లయింది. ఎప్పుడు మాదిరిగానే పట్టణంలో కురిసిన చిన్నపాటి వర్షానికి పలు వార్డులలో వీధి కాలువల్లో నీరు నిండి రోడ్డుపైకి రావడంతో దుర్వాసనతో పాటుగా దోమలు అధికంగా విజృంభించాయి.

టీడీపీ ఆధ్వర్యంలో ఏరువాక

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని మాసాహెబ్పేట గ్రామంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కంకిపాటి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఏరువాక కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పనులు ప్రారంభించారు. ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం పెదిరెడ్డి చిట్టిబాబు, కంకిపాటి వెంకటే శ్వరరావు మాట్లాడుతూ రైతులు, కార్మికులు, బడుగు, బలహీన వర్గాల కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి వస్తే రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మేనిఫెస్టో రూపొందించారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బొంది కాశీవిశ్వనాద్, చింతకాయల రాంబాబు, గణపర్తి రాజబాబు, వేములపూడి అప్పారావు, కీర్తి సీతారాం, పెదిరెడ్డి శ్రీరాములు, కురందాసు శివ, వెలుగుల నూకరాజు, కొంతం సత్యనారాయణ, బొలిశెట్టి అప్పారావు, గిరిధర్, పల్లెల సత్యనారాయణ, కక్కల శ్రీను పాల్గొన్నారు.

18,19, 20 తేదీలలో మోదకొండమ్మ జాతర

విశాలాంధ్ర - పెందుర్తి : గోపాలపట్నం పరిసర ప్రాంతప్రజల ఆరాధ్యదేవత శ్రీ మోదకొండమ్మ జాతర ఈ నెల 18, 19, 20 తేదీలలో జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలియ చేసారు. ఈ మేరకు జీవీఎంసీ 92వ వార్డు ఇంద్రా నగర్ లో గల అమ్మవారి ఆలయంలో గోడపత్రికను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదకొండమ్మ జాతరకు సుదూర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు వస్తారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 18న పుట్టబంగారం తీసుకురావడం, 19, 20 తేదీలలో ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలియచేసారు.

కేజీబీవీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - పద్మనాభం : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పరిష్కరించు కొని ఆదివారం మండలం లోని నేలేర్రు లో విద్యార్థిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేవీ సిబ్బంది విద్యా ర్థులకు ఐదు సైకిల్ను అందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమాండర్ మాట్లాడుతూ చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యతని అందువల్ల బాధ్యతగా అందరూ మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేవీ కమండర్ హరి, జేఎస్ ఓ సత్యానారాయణ, సైంటిఫిక్ అసిస్టెంట్ ప్రవీణ్, దేవరాజ్, డీఈవో చంద్రకళ, ఏపీసి శ్రీనివాసరావు, జిసిడిఓ డాక్టర్ కలిషా బేగం, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎంవి విశ్వేశ్వరరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ చంద్రకళ, భీమిలి కేజీబీవీ ప్రిన్సిపాల్ కుమారి గంగ, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

93 వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే అదీప్రాజ్



విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ జీవీఎంసీ 93 వ వార్డులో ఆదివారం పర్యటించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 492 సచివాలయం పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. 95శాతానికి పైగా ఎన్నికల హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆదిరెడ్డి మురళి దాసరి సత్తిబాబు బండి సత్తిబాబు హరి హర్ష సూరిబాబు వినోద్ వర్మ ఏపీడి శ్రీ రామ్, ఏఈ కుమార్, వర్క్ ఏఈ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

కౌలు రైతుల సంక్షేమం కోసం రూ. 10 వేల కోట్లతో రక్షణ నిధిని ఏర్పాటు చేయాలి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయలతో నిధులు కేటాయించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కౌలు రైతుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తక్షణమే జారీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయాలని, గ్రామ సభలు నిర్వహించి భూయజమానులతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పంట రుణాలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధన ప్రకారము 1.60 లక్షల వరకు షూరిటీ లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా యజమానులకు మాత్రమే ఇచ్చారని కౌలు రైతులకు ఇవ్వకపోవడంతో ఖరీఫ్ సీజన్లో సాగు చేసుకునేందుకు కౌలురైతులకు పెట్టుబడి లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన యంత్ర సేవ పథకంలో కౌలు రైతులు అర్హతకు నోచుకోలేదని అన్నారు. కస్టమర్స్ హైరింగ్ (సిహెచ్సి) కేంద్రాలు ఏర్పాటు చేసి ఆ గ్రూపులలో కౌలు రైతులను చేర్చి పథకం వర్తింప చేయాలని అన్నారు. ఖరీఫ్ సీజన్లో 90 శాతం సబ్సిడీతో అన్ని రకాల విత్తనాలు, ఎరువులు కౌలు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా జూన్ ఆఖరి నాటికి సదస్సులు నిర్వహి స్తున్నామని వాటికి కౌలు రైతులు విధిగా హాజరు కావాలని జమలయ్య పిలుపు నిచ్చారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వె చలపు వెంకటరమణ (కాసుబాబు), రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి అప్పలరాజు, రైతు సంఘం నాయకులు మేక సత్యనారాయణ, కోరుబిల్లి శంకర్రావు, రాజన దొరబాబు, జి.దేవుడు బాబు, నరాల శెట్టి సత్యనారాయణ, ఈశ్వరరావు, వీయ్యపురాజు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా మూడవ విడత చందన సమర్పణ

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామికి చందనం అలంకరణలో గోవిందరాజ స్వామి జ్యేష్ఠ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడో విడత చందన సమర్పణ ఆదివారం సంప్రదాయ బద్ధంగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాత 'సేవతో మేల్కొలిపారు. విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం పూజలు జరిపారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాలు, పండితుల పారాయణం నడుమ సుగంధ ద్రవ్యాలు మిళితం చేసి ముందుగా సిద్ధం చేసిన మూడు మణుగుల శ్రీగంధాన్ని స్వామికి అలంకరించారు. మూడు విడతల చందన సమర్పణతో సింహాద్రినాథుడు నూతన శోభతో భక్తులను దర్శనమిచ్చారు. (అప్పన్న స్వామి దేవాలయంలో దేవతామూర్తులకు జ్యేష్టాభిషేకం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సపరివారంగా ఆలయ ఆస్థాన మండపంలో వేదికపై ఆశీనులను చేశారు. విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం పూజలు జరిపారు. వేదమంత్ర పఠనం జరుగుతుండగా మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తులకు విశేష పంచామృతాభిషేకం, సుగంధ పరిమళ జలాలతో విశేష తిరుమంజనం జరిపించారు. స్వామి, అమ్మవార్లకు చందనం అలంకరించి ధూపదీప సేవలు నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణోత్సవం కమనీయంగా జరిపించారు.

టిక్కెట్ రూ.40....గుండు రూ.50

భక్తుని వద్ద దోపిడి రూ.90

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. కోరిన కోర్కెలు తీర్చే సింహాద్రి అప్పన్న కు నీలాలను సమర్పించడం ఆనవాయితీ. సింహాద్రి అప్పన్నను అధికంగా పేద, సామాన్య భక్తులు దర్శించుకుంటారు. వీరు హుండీలో సమర్పించిన ముడుపులు, మొక్కుబడులు, విరాళాలు తో స్వామివారికి, అనుబంధ ఆలయాల పెరుమాళ్ కు దుపా, దీప నైవేద్యాలు, ఆలయ నిర్వాహణ, సిబ్బంది జీత బత్యాలు, భక్తులకు కావలసిన సదుపాయాలకు ఉపయోగించటం జరుగుతుంది. అంటే భక్తుడు లేకుంటే భగవంతుడు లేడు, భగవంతుడు లేకుంటే ఈ జగత్ సృష్టి లేదు. క్రితం ఇందుకు సాక్ష్యం వందల సంవత్సారాల వాట్ నాట్ అని తెలిసేలా చేసింది శ్రీ కృష్ణుడు. అందుకే భక్తులు ఎండనక, వాన అనక భక్తి కే ప్రాధాన్యం ఇస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు భక్తులను నిలువు దోపిడి చేస్తున్నారు. ఇటివల రాష్ట్ర ప్రభుత్వం క్షురకులకు అన్యాయం జరగకుండా నెలకు ?20,000 వేతనాన్ని మంజూరు చేయాలని దేవాదాయశాఖకు ఆదేశాలు జారీచేసంది. అప్పటీ వరకు దేవస్థానం వారు తలనీలాలకు ఒక్కో టిక్కెట్ ?25 లు అయితే అందులో క్షురకులకు ?15, దేవస్థానంకు ?5లు ఉండేది. ఇటివల దేవస్థానం వారు తలనీలాల టిక్కెట్ ధర 40లకు పెంచటం జరిగింది. అయితే సింహాద్రి అప్పన్నకు తలనీలాలు సమర్పించే భక్తులకు అటు టిక్కెట్ ధరఏ ?40, గుండు గీసెందుకు ఏ?50 కప్పం వెరసి ఏ90లు తప్పని సరి పరిస్థితుల్లో చెల్లిస్తున్నారు. వీరిని ఇది తప్పు అని ప్రభుత్వ అదేశాల మేరకు ?20,000 నెలకు చెల్లిస్తున్నారుగా ఇంకా ఈ దోపిడీ ఎందుకని అడిగే అధికారులు గాని, పాలకమండలి సభ్యులు కాని అడిగే నాథుడే కరువయ్యాడు అని భక్తులు మనో వేదన చెందుతున్నారు. అంతే కాకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు రావచ్చును అని మంది భక్తులు అంటున్నారు.

రైలు ప్రమాద మృతులకు ఏఐటీయూసీ సంతాపం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో కోర మాండల్, యశ్వంత్పూర్ రైళ్లు ఢీ కొని 300 మంది మరణించడం, దాదాపు వెయ్యి మంది క్షతగాత్రులు కావడంపై ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లాసమితి కో. కన్వీనర్ కోన. లక్ష్మణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారికి ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా సమితి తరపున అది వారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం సాంకేతిక లోపం, మానవ తప్పిదం వల్ల జరిగిందా అనే అంశంపై చర్చలు, కథనాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. "నూటికి నూరు శాతం ప్రభుత్వ లోపమే అని ఏఐటీయూసీ భావిస్తోందన్నారు. లోకో సిబ్బందిపై ఒత్తిడి, పని భారం, సరిపడా సిబ్బంది లేకపోవడం, కొత్త నియామకాలు చేయకపోవడం, కొన్ని విభాగాలను ప్రైవేటు రంగానికి అప్పగించడం వల్ల ఈ ఘోర దుర్ఘటన జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనకు కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా ప్రధాని మోదీ, రైల్వే శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మృతులకు రూ.50 లక్షలు, క్షతగ్రాత్రులకు రూ.25 లక్షలు, మృతుల కుటుంబాలలో ఒకరికి రైల్వేలో ఉద్యోగం కల్పించాలని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా సమితి డిమాండ్ చేసింది. చనిపోయిన వారికి తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని ఏఐటీయూసీ వ్యక్తం చేస్తున్నదని లక్ష్మణ తెలిపారు.

విద్యార్థి దశ నుండి అంబేద్కర్ గురించి తెలుసుకోవాలి

విశాలాంధ్ర - మల్కాపురం : ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే అంబేద్కర్ గురించి మరియు అతని స్ఫూర్తిదాయకమైన పోరాటాలను గురించి తెలుసుకోవాలని బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై.హరిబాబు అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ - స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం మొదలైన విషయాలను ప్రతి విద్యార్థి అవగాహన చేసుకోవాలని, ప్రతి మనిషిని గౌరవంతో, మానవత్వంతో, సమానంగా ఆదరించాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా అధ్యక్షులు ఎం.మల్లయ్య రాజు మాట్లాడుతూ- విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రశ్నించి, నిజాలను తెలుసుకోవాలని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ అధికారి ప్రోగ్రాం అధికారి వైఅనసూయదేవి, ప్రముఖ కార్మిక నాయకులు బి.సత్యానందం, అంబేద్కరీయులు పి.సిద్ధార్థ, నరసింహారాజు, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ ప్రసంగించారు. అనంతరం అంబేద్కర్ పై నిర్వహించిన క్విజ్ విజేతలకు హరిబాబు బహుమతులను ప్రదానం చేశారు. ప్రథమ బహుమతిని సృజన టీం,ద్వితీయ బహుమతి సునీత టీం, తృతీయ బహుమతిని సంజన టీం, కన్సోలేషన్ బహుమతిని జ్యోతిర్మయి టీం గెలుచుకున్నారు. వీరిని అంతా ప్రశంసించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత భాగ్యలక్ష్మిని బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు వై. హరిబాబు లిప్రజ్ఞాపురస్కారంలి తో సత్కరించారు.

జగన్నాధపురం రైతులకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం చందక పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో గ్రేహౌండ్స్ పోలీస్ డిపార్ట్మెంట్ వారికి 133 మంది రైతులు 127 ఎకరాల భూమిని గ్రేహౌండ్స్ పోలీసులకు బెటాలియన్ నిమిత్తం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి విచ్చేసి 133 రైతులకు ఘనంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి టీడీడి చైర్మన్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఈ బెటాలియన్ స్థలం రైతులకు నష్టపరిహారంగా భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు చొరవతో ప్రతి ఒక్క రైతు నష్టపోకుండా అందరికీ నగదు అందాలని జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం చేశారని తెలిపారు వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో లబ్దిదారులకి అందరికీ న్యాయం చేసే విధంగా కులమత బేధం లేకుండా సంక్షేమ పథకాలు అన్నీ కూడా ఏ ప్రభుత్వం చేయలేని విధంగా జగన్మోహన్ రెడ్డి అందించారని తెలిపారు. అలాగే టిడిపి మాజీ సర్పంచ్ అప్పలరాజు పలు సమస్యలపై చైర్మన్ గారికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడపలవరాజు, ఎమ్మెల్సీ వరుధి కళ్యాణి, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, ఎంపీపీ శారద ప్రియాంక, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావు, ఏం సి వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, భీమిలి యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్, చందక సర్పంచ్ బంక శ్రీను, ఎంపీటీసీ వి.అప్పలనాయుడు ఎంపీటీసీలు, సర్పంచులు, రైతులు, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర చింతపల్లి : ప్రభుత్వ ప్రైవేటు రంగ ఐటిఐ లలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని స్థానిక ఐటిఐ ప్రిన్సిపాల్ కే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అల్లూరి జిల్లా ప్రవేశాలకు ఈనెల 6వ తేదీని ఆఖరి తేదీగా నిర్ణయించడం జరిగిందని ఈ లోపే అభ్యర్థులు (iti.ap.gov.in అనే వెబ్సైట్లో) ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని, ఇదివరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా తమ యొక్క ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో సమీప ఐటిఐ లలో వెరిఫికేషన్ చేయించుకోవాలని, మరిన్ని వివరాలకు 9866108607, 9494377833 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని లేదా నేరుగా సమీపంలోని ఐటిఐ లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కె. రాజరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

PUBLIC NOTICE

E.File No. 342150 Dt. 02.06.2023

The Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam has prepared road Development Plan (RDP) proposal for Widening of Existing Diamond Park to Shanthipuram NH-16 75'-0" wide Road to be widened to 100'-0" (30.00 mt) covered by Allipuram ward TS.No. 656, 658, 659, 661 Block No. 23 of Allipur Ward, Sy.No. 22, 23, 24, 27, 28 of Respuvanipalem Revenue Village and Sy.No. 29, 30, 33, 34 & 36 of Allipur Extension Ward Revenue Village as per G.O.Ms.No. 223 MA&UD Dept, Dt. 09-07-2018. Hence the general public are hereby informed to submit their objections / suggestions if any. In this regard, within 15 days from the date of publication of this notification GVMC pertaining to the above approval of Existing Diamond Park to Shanthipuram NH-16 75'-0" wide Road to be widened to 100'-0" (30.00 mt) to an length of 1.15 km. Failing which it will be considered that there are no objections / suggestions etc., and the above approval of Road Development Plan (RDP) will be processed as per rules.

Sd/- COMMISSIONER, GVMC

తెలుగుదేశం ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు మేలు

విశాలాంధ్ర - చింతపల్లి : తెలుగుదేశం ప్రభుత్వం తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి అన్నారు. ఆదివారం చింతపల్లి వచ్చిన ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటినుండి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి సమస్యలు పరిష్కరించడమే గాక ప్రతి ఒక్కరిలో రాజకీయ చైతన్యం నింపిందన్నారు. ఆనాటి వరకు రాజకీయం గురించి అంతగా తెలియని ప్రజలంతా రాజకీయ పాటాలు తెలుగుదేశం పార్టీలోనే నేర్చుకోవడం జరిగిందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను పురస్కరించుకుని రాజమహేంద్రవరంలో విడుదల చేసిన తెలుగుదేశం మేనిఫెస్టో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి నాలుగేళు పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రజలకు చేసిన మేలేమీ లేదన్నారు. వైకాపా ప్రభుత్వం తీరు బటన్ రెడ్డి, భజన పాలకులు అన్నచందంగా తయారైందన్నారు. నవరత్నాలు, సంక్షేమం పేరుతో నమ్మిన ప్రజలను నిలువునా మోసగించిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అభివృద్ధిని విస్మరించి, సంక్షేమం ముసుగులో సర్వం దోచు కుంటున్నారని విమర్శించారు. గడపగడపకు మన ప్రభుత్వం పేరిట ప్రతి ఒక్క కుటుంబాన్ని కలుస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతాలలో అభివృద్ధి ఎందుకు కుంటు పడిందో సమాధానం చెప్పాలన్నారు. మన్య ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలోనూ, ప్రధాన రహదారులలో సైతం గుంతలు పూడ్చలేని గుదిబండగా వైకాపా ప్రభుత్వం తయారయ్యిందన్నారు. పాడేరు కనెక్టివిటీ రహదారులంటూ ప్రచార ఆర్భాటం చేసిన వైకాపా ప్రభుత్వం వాటిని ఎందుకు అర్ధంతరంగా నిలిపివేసిందని ప్రశ్నించారు. మన్య ప్రాంతంలో ముఖ్యమైన వాణిజ్య పంటగా ఉన్న పసుపు కి గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయలేని వైకాపా ప్రభుత్వం రైతులకు అన్ని విధాల తమ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆదుకుంటున్నామని చెప్పడం అర్ధరహితం అన్నారు. మన్య ప్రాంతంలో ప్రతి ఇంట పసుపు రాశులుగా ఉందన్నారు. గిట్టుబాటు ధర లేక పసుపు అమ్ముకోలేని దుర్భర స్థితిలో గిరి రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం పసుపు కి, గిరి రైతు సాగు చేసే ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాడేరు మాజీ చైర్ పర్సన్ బొర్ర విజయ రాణి, తెదేపా నాయకుడు మొట్టడం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఇటీవల నగరంలో పెరుగుతున్న హత్యలు నేపథ్యంలో రౌడీ షీటర్ల ఆగడాలపై కళ్లెం వేసేందుకు సిపి నడుంబిగించారు. దోపిడీలు, హత్యలకు పాల్పడుతూ నగర ప్రశాంతతకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విశాఖ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రౌడీలు, సస్పెక్టులు, పాత నేరస్తుల కదలికలపై పోలీసు అధికారులు దృష్టి సారించాలని, వారితో సన్నిహితంగా వుండే వ్యక్తుల వివరాలు, వారి జీవనోపాధి ఇతర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి వారి కదలికలపై నిఘా ఉంచాలని నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ అన్ని పోలీస్ స్టేషన్లో సీఐలకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆదివారం పాత నేరస్థులను రౌడీ షీట్లను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. వారు కలుస్తున్న వ్యక్తులపై నిఘా వుంచి, మరల ఏదైనా నేరం చేసే అవకాశం ఉన్నదా అనే సమాచారాన్ని తెలుసుకోవాలని, ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి నగర బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి తెలియజేయాలనీ సి.పి పోలీస్ అధికారులకు స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా పోలీస్ అధికారులు వారి వారి స్టేషన్ల పరిధిలో కౌన్సిలింగ్ ఇస్తూ రౌడీ షీటర్లు ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. ఎక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలను, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలుపరుచుట, నగర బహిష్కరణ విధించడం కూడా జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

మానవత్వం లేని పెత్తందారీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి : బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఒడిస్సా లోని బాలేశ్వర జిల్లాలో మూడు రైళ్లు ఢీకొన్న దుర్ఘటన వందలాది కుటుంబాలు అర్ధరాత్రి జరిగిన సంఘటన పెను విషాదాన్ని నింపగా ప్రమాద సంఘటన జరిగిన వెంటనే స్థానిక ప్రజలు ఇతోధికమైన మానవత్వాన్ని చాటుకుని క్షతగాత్రులకు సహాయం అందించడంతోపాటు ఆసుపత్రులకు తరలించి వందలాది మంది యువకులు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారని పెద్ద వయసు వారు కూడా రక్తదానం చేయడానికి వచ్చిన వారు చూపిన మానవత్వానికి చాటుకున్న వారందరికీ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు వద్ద నాగ జగదీశ్వరరావు వందనాలు తెలియజేశారు. విపత్తుకర పరిస్థితులు సంభవించినప్పుడు మానవత్వాన్ని చాటుకోవడానికి కూడా జగన్ రెడ్డికి పెత్తందారుల అహం కలిగిన వ్యక్తి అని వరదలు వచ్చి వంటలు నష్టపోయిన రైతాంగం దగ్గరకు వెళ్ళరు, ప్రకృతి విలయతాండం చేసి అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో కొట్టుకుపోయి అనేకమంది చనిపోయిన ఇల్లు వాకలు లేక అన్నార్తులు రోడ్డుని పడిన ఈ పెత్తందారి జగన్ రెడ్డి ప్రజల వద్దకు వెళ్లరు, విశాఖ జిల్లాలో అనకాపల్లి జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీలో అనేక ప్రమాదాలు జరుగుతున్న కార్మికులు చనిపోయినప్పుడు గాని, అచ్యుతాపురం ఎస్ఇ జెడ్ లో అనేకమంది కార్మికులకు ప్రమాదంలో చనిపోయిన వారిని, క్షతగాత్రులను గాని ఏనాడు పరామర్శించలేదని ,మూడు రైళ్లు ప్రమాదంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రమాద ఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించి వారి మానవత్వాన్ని చాటుకొని చనిపోయిన కుటుంబాలకు 10 లక్షలు క్షతగాత్రులకు రెండు లక్షల చొప్పున మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించారని, ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రజలు 348 మంది ప్రయాణికులు ఉన్నారని 113 మంది ఆచూకీ తెలియడం లేదని తెలిసిన జగన్ రెడ్డి తాడేపల్లికే పరిమితమయ్యారని ఉదయం లేచి సమీక్షలు తో కాలం గడిపేరని, అదే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తమిళనాడుకు చెందిన ప్రజలు ఉన్న లేకపోయినప్పటికీ స్పందించి ప్రత్యేక రైల్లో అధికార బృందాన్ని పంపి చర్యలు తీసుకున్నారని, రాష్ట్ర మంత్రులు తీరిగ్గా ప్రమాదం జరిగిన మరుసటి రోజు సాయంత్రానికి మంత్రి అమర్నాథ్ పరామర్శించారు తప్ప ఎటువంటి ఆర్థిక సహాయం ప్రకటించలేదని పత్రికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అనేక ఇబ్బందులు పడినట్లుగా కథనాలు ఉన్నాయని ఆసుపత్రిలో అనేకమంది చికిత్స పొందుతున్నారని వారి పట్ల ఏం చర్య తీసుకున్నారో ఈ మొద్దు మంత్రులు ప్రకటనల చేసే ధైర్యం కూడా లేకపోయిందని నాగ జగదీష్ మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి హెూదా చూపించడం ఆకాశంలో విమానాల్లో ప్రయాణం చేయడం,ప్రజలకు కనపడకుండా పర్దాలు చాటున సమావేశాలకు వెళ్లడం ప్రకృతిని చెట్లను సర్వనాశనం చేయడం ,ఇటువంటి చర్యలకు ముందుంటారని పెత్తందారు మనస్తత్వం ఆలోచనలు కలిగి ఉన్నవారు మాత్రమే ఇటువంటి చర్యలకు పాల్పడతారని, వీరిలో ఒడిస్సా లోని బాలేశ్వర జిల్లాలో మూడు రైళ్లు ఢీకొన్న దుర్ఘటన వందలాది కుటుంబాలు అర్ధరాత్రి జరిగిన సంఘటన పెను విషాదాన్ని నింపగా ప్రమాద సంఘటన జరిగిన వెంటనే స్థానిక ప్రజలు ఇతోధికమైన మానవత్వాన్ని చాటుకుని క్షతగాత్రులకు సహాయం అందించడంతో పాటు ఆసుపత్రులకు తరలించి వందలాది మంది యువకులు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారని అన్నారు. పెద్ద వయసు వారు కూడా రక్తదానం చేయడానికి వచ్చిన వారు చూపిన మానవత్వానికి చాటుకున్న వారందరికీ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు వద్ద నాగ జగదీశ్వరరావు వందనాలు తెలియజేశారు. ఆకాశంలో విమానాల్లో ప్రయాణం చేయడం,ప్రజలకు కనపడకుండా పర్దాలు చాటున సమావేశాలకు వెళ్లడం ప్రకృతిని చెట్లను సర్వనాశనం చేయడం,ఇటువంటి చర్యలకు ముందుంటారని పెత్తందారు మనస్తత్వం ఆలోచనలు కలిగి ఉన్నవారు మాత్రమే ఇటువంటి చర్యలకు పాల్పడతారని, వీరిలో మానవత్వం భావాలు కనపడవని నాగ జగదీష్ అన్నారు.

గాలి వాన బీభత్సం

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఆదివారం ఉదయం నుండి ఎండ వేడిమితో అల్లాడిన గిరిజనానికి సాయంత్రం కురిసిన వర్షం ఊరట నివ్వకపోగా ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో పాటు పిడుగుల వర్షానికి ప్రజానికం బీతిల్లారు. మండలంలో ఆడాకుల లో ఈదురు గాలులకు అప్పనదాసు ఇంటిపై రేకులు ఎగిరిపోయి లక్ష రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించింది. ఇటీవలే నూతనంగా నిర్మించుకున్న ఇంటి పై భాగం కూలిపోవడంతో బాదిత కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. కాగా మండల వ్యాప్తంగా పలుచోట్ల కురిసిన గాలివాన బీభత్సాన్ని సృష్టించగా పిడుగుపాటు వర్షానికి మండల వాసులు భయాందోళనకు గురయ్యారు. ఈదురు గాలులకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఉక్కపోతతో ప్రజానీకం ఇబ్బందులు పడ్డారు.

ముంపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురవుతున్న నిర్వాసితులకు 2013 కొత్త భూసేకరణ చట్టంప్రకారం నష్ట పరిహారం పునరావాసంఇవ్వాలని పాదయాత్ర సన్నాహక సభలో సి.పి.ఎం. మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చొక్కానపల్లి చిన్న మట్టపల్లి గ్రామాలలో గ్రామస్తులతో ఆ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగాఆ పార్టీ మండల కార్యదర్శి సోయం చినబాబు మాట్లాడుతూ జూన్ 20 నుండి జూలై 9 వరకూ నెల్లిపాక నుండి విజయవాడ వరకు 18 రోజులు 400 కిలో మీటర్లు 1000, మందితో పాదయాత్ర కొన సాగుతుందని ముంపు గ్రామాలను కలుపుతూ సాగే మహా పాదయాత్ర కు పార్టీలకతీతంగా నిర్వాసితులు అధిక సంఖ్యలో కదిలి రావాలని ఆయన కోరారు. వరదల నుండి నిర్వాసితులను రక్షించే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని గత వరదల్లో నష్టపోయిన నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు తోడం రాజు గుండెపూడి లక్ష్మణ రావు పంకు సత్తిబాబు సున్నం దూలయ్య కారం కృష్ణ మూర్తి సోడి మల్లయ్య కారం దారయ్య ఆత్మకూరు కాంతారావు సోడి భుబమ్మ పండ వెంకటేశ్వర్లు సోడి రాజారావు మాజీ సర్పంచ్ పులి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

లంకవానిపాలెం గ్రామస్తుల ఉప ముఖ్యమంత్రి 'బూడి' పైనే ఆశలు

విశాలాంధ్ర - కే కోటపాడు : అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలంలో లంకవానిపాలెం ఓ చిన్నకు గ్రామం. కేవలం 264 ఇల్లు 12 95 మంది జనాభా కలిగి ఉంది. విజయ నగరం అనకాపల్లి జిల్లాలకు ఈ గ్రామం మీదుగా వెళ్లే తారు రోడ్డు సరిహద్దు రేఖగా ఉంది. గ్రామానికి చెందిన వ్యవసాయ భూములు విజయనగరం జిల్లా పరిధిలో ఉండగా ఇల్లు అనకాపల్లి జిల్లాలో ఉన్నాయి. ఇదిలా ఉండగా ఎల్ కోట మండలం కల్లేపల్లి రేగలో ఉన్న సదానంద విజయకేశవ స్వామి ఆలయానికి చెందిన భూములు 165 ఎకరాలు ఉన్నాయి. లంకవానిపాలెం కు చెందిన 15 ఎకరాల వ్యవసాయ భూమి , 90 శాతం ఇల్లు లు దేవాదాయ శాఖ భూముల్లోనే లోనే ఉన్నాయి. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల వీహెచ్సీ అంగన్వాడీ కేంద్రం పంచాయతీ కార్యాలన్నీ ఈ దేవాలయ భూముల్లోనే ఉన్నాయి. చుట్టుపక్కల ఉన్న డి అగ్రహారం పెద్దిరెడ్డిపాలెం కల్లేపల్లి రేగ గ్రామాల్లో ఉన్న వ్యవసాయ భూములన్నీ కేశవ స్వామి ఆలయానికి చెందినవే. ఎప్పుడో జరిగిన చిన్న పొరపాటు వల్ల లంక వానిపాలెం గ్రామం దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లిందని సర్పంచ్ వేచలపు దొరబాబు తెలిపారు. వేచలపు దొరబాబు తండ్రి వేచలపు సత్యం గతంలో సర్పంచుగాను ఎంపీటీసీ సభ్యునిగాను అనేక మార్లు పదవులు చేపట్టారు. ఆ సమయంలో మంత్రులుగా పదవులు చేపట్టిన కే.వి.ఆర్.ఎస్ పద్మనాభ రాజు కోళ్ల అప్పలనాయుడులను ఎన్నో దఫాలుగా గ్రామ సమస్యలు చెప్పిన ఫలితం కనిపించలేదు. అప్పట్లో దేవా దాయ శాఖ మంత్రిగా పనిచేసిన కోళ్ల అప్పలనాయుడు కూడా ఈ సమస్యను పరిష్కరించలేక పోయారు. ప్రస్తుతం విజయ నగరం జిల్లా పరిధిలో ఉన్న వ్యవ సాయ భూములు మరియు లంకవానిపాలెం గ్రామాన్ని దేవాదాయ శాఖ నుండి తప్పించాలని సర్పంచ్ దొం బాబు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు విన్న వించారు. ఇటీవల గ్రామస్తులతో కలిసి ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సమస్యలు చెప్పుకున్నారు. ఆలయ ఈవో శ్రీనివాస రావును పిలిపించి సమస్యను అడిగి తెలుసు కున్నారు. కేశవ స్వామి భూ ములకు సంబంధించి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఆంధ్ర కశ్మీర్ ప్రాంతంలోని అందాలు అద్భుతం

లంబసింగి తాజంగి ప్రాంతాలలో పర్యటించిన పాట్నా హైకోర్టు జడ్జి

విశాలాంధ్ర - చింతపల్లి : ఆంధ్ర కశ్మీర్ ప్రాంతంలోని అద్భుతమని పాట్నా హైకోర్టు జడ్జి ప్రభత్ కుమార్ అన్నారు. మండలంలోని ఆంధ్ర కశ్మీర్‌గా పేరుందిన లంబసింగి, తాజంగి ప్రాంతాలలో ఆదివారం ఆయన పర్యటించారు. లంబసింగిలోని ఏపీ టూరిజం రిసార్ట్స్, అదే క్రమంలో తాజంగి జలాశయం వద్ద రోప్ వే తదితర ప్రాంతాలను వీక్షించారు. స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్, తహసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్ తదితరులు ఆయనకు సాగర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసులు ఆయనకు గౌరవ సూచకంగా కవాతు నిర్వహించారు. గౌరవ వందనాన్ని స్వీకరించిన ఆయన ఆంధ్ర కశ్మీర్ ప్రాంతాలను వీక్షించిన అనంతరం మాట్లాడుతూ ఆంధ్ర కశ్మీర్ ప్రాంతపు అందాలు అద్భుతమని, పచ్చని ప్రకృతి సోయగాలతో పాటు సహజ సిద్ధమైన వాతావరణం కలిగి స్వచ్ఛమైన ప్రాణవాయువు పుష్కలంగా అందిస్తున్న ఈ ప్రాంతంలో పర్యటించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, ఏపీ టూరిజం లంబసింగి బాధ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం మద్ది గ్రామ పంచాయతీలో ఆదివారం మరిడమ్మ తల్లి జాతర మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ గ్రామంలోని మరిడమ్మ తల్లి పుట్ట ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి నూతనంగా స్థానిక ఎంపీపీ కే రాంబాబు ఆధ్వర్యంలో గుడిని నిర్మించారు .ఈ గుడి ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పండుగ మహెూత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమలు సమర్పించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎస్ గిరిబాబు ,మాజీ ఎంపీటీసీ సభ్యులు బి శ్రీనివాసరావు, కే పైడిరాజు ,వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు మరియు సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు ధనిశెట్టి కృష్ణ మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట : పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు ధని శెట్టి కృష్ణ (39) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కృష్ణ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలు తలెత్తడంతో కాకినాడలోని ప్రైవేటు ఆసు పత్రిలో చేర్చి చికిత్స నిర్వహించారు. అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కృష్ణకు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. మృతి చెందిన కృష్ణ, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావుకు తమ్ముడు కావడంతో ఆయన కుటుంబ సభ్యులను పలు పార్టీకి చెందిన నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ప్లాస్టిక్ రహిత మన్యాన్ని రూపొందిద్దాం



విశాలాంధ్ర - కొయ్యూరు : ప్లాస్టిక్ రహిత మన్య నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అటవీ సెక్షన్ అధికారి సింహాద్రిపేర్కొన్నారు. మండలంలోని రావణాపల్లి పంచాయతీ తోటలూరు గ్రామంలో చింతపల్లి డిఎఫ్ఓ ఆదేశాల మేర పెదవలస రేంజ్ అటవీ సెక్షన్ అధికారి సింహాద్రి ఆధ్వర్యంలో గిరిజనులకు పర్యావరణ పరిరక్షణ జీవన విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణ కాలుష్యం తద్వారా అనేక రోగాల సంక్రమిస్తున్నాయని వాటిని అధిగమించాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలన్నారు. ప్లాస్టిక్ రహితం మన్య నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి నేల సంరక్షణ నీటి నిర్వహణలో కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవో దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆగస్ట్ 3 వరకు కామ్రేడ్ ఆనంద్ సంస్మరణ సభలు

చింతూరు - విశాలాంధ్ర : సిపిఐ మావోయిస్ట్ పార్టీ పొలిట్‌బ్యూరో సీనియర్ సభ్యుడు కామ్రేడ్ ఆనంద్ (కటకం సుదర్శన్) మే 31, 2023న మధ్యాహ్నం 12:20 గంటలకు దండకారణ్యంలోని గెరిల్లా మండలంలో తీవ్ర అనారోగ్యం, క్రానిక్ బ్రాంకైటిస్, డయాబెటిస్, మరిన్ని కారణాలతో తుది శ్వాస విడిచారనీ. రక్తపోటు సమస్యలతో బాధపడుతూ, చివరిగా అతను గుండె ఆగిపోవడం వల్ల బలిదానం చేశాడనీ కమిటీ సభ్యులు అభయ్ ఒక ప్రకటనలో తెలిపారు. వందలాది మంది పార్టీ, జనముక్తి గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) కార్యకర్తలు, నాయకులు, కమాండర్లు ఆయన సంస్మరణ సభకు హాజరై విప్లవాత్మక లాంఛనాలతో అంత్యక్రియలు చేశారనీ. ఆయన బలిదానం పట్ల సిపిఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేసిందనీ. వారికి విప్లవ జోహార్ అర్పించారన్నారు. అతని జీవిత భాగస్వామి, అతని కుటుంబ సభ్యులు మరియు స్నేహితులకు సానుభూతి తెలియజేస్తుందనీ తెలిపారు.

ప్రతి ఒక్కరూ విద్యావంతులైన నాడే పురోభివృద్ధి

విశాలాంధ్ర - కొయ్యూరు : ప్రతి ఒక్కరూ విద్యావంతులైన నాడే ఆయా గ్రామాలు ప్రాంతాల పురోభివృద్ధి సాధ్యమని తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్, సమాజ సేవకుడు దుమంతి సత్యనారాయణ పేర్కొన్నారు. అడవి బిడ్డలకు విద్యాదానం పేరిట నూతన కార్యక్రమాన్ని చేపట్టిన సత్యనారాయణ మండలంలో ఇటీవల 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను సన్మానిస్తూ చదువు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తున్నారు. దీనిలో భాగంగానే ఆదివారం మండలంలోని బూదరాళ్ల పంచాయతీ మారుమూల గ్రామాలైన గోధుమలంక వంతమర్రి పోకలపాలెం పిట్టలపాడు పోతవరం బాలరేవుల కొయ్యూరు గ్రామాలకు చెందిన 18 మంది పది పాసైన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ సాలువాతో సన్మానించారు. బాలరేవుల గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉత్తమ విద్య వల్ల మంచి చెడులపై విచక్షణ జ్ఞానాన్ని కలిగి ఉంటారని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా చదువుపై దృష్టి సారించి కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరి కన్న తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి చదువుకున్న పాఠశాలలకు విద్య నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాగిన సంజీవ్ స్థానిక పెద్దలు అరవింద్ నరేష్ భరత్ లక్ష్మణ్ రమణ వరప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని జనవాణిలో హామీ



విశాలాంధ్ర - యలమంచిలి/రాంబిల్లి : మండలంలో వాడ నరసాపురం గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం నాడు ముందుగా గ్రామంలోని మహిళలు పూలమాలలతో, మంగళ హారతులతో విజయ్ కుమార్ కు స్వాగతం పలికారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని వెంటనే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపిస్తానని హామీ ఇచ్చారు.తదుపరి సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ వాడ నరసాపురం గ్రామంలో ఉన్నటువంటి అనేక సమస్యలను అధికార పార్టీ నేతలు గాలికొదిలేసారన్నారు. నియోజకవర్గంలోని యువతకు తీరని అన్యాయం చేశారని వారిపై నిప్పులు చెరిగారు. రాబోయే ఎన్నికల్లో తాను జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే వాడ నరసాపురం గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి బాటలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర, మండల పార్టీ ఇంచార్జ్ బయలుపూడి శ్రీరామదాసు, సీనియర్ నాయకులు జనవాణి ఇంచార్జ్ పైల రామునాయుడు, ప్రధాన కార్యదర్శి చోడవల్లి ప్రసాద్,చోడవల్లి మంగరాజు, పొట్నూరి శివశంకర్, అగ్గాల భాస్కరరావు, జనసేన పార్టీ నాయకులు జన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ యంత్రా సేవా పథకం

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో చందక పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో వైయస్సార్ యంత్ర సేవా పథకం లో భాగంగా 15 ట్రాక్టర్లు రైతులకి అందించడం జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవనీయులైన టి.టి.డి. చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డిని భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి , జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ వారి చేతుల మీదుగా రైతులకు ట్రాక్టర్లు రాయితీ పై పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 1.09 కోట్ల విలువైన 15 ట్రాక్టర్లు 36 లక్షల రాయితీ తో జిల్లాలో 15 కస్టమ్ హైరింగ్ సెంటర్ గ్రూపులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. అప్పలస్వామి సహాయ వ్యవసాయ సంచాలకులు బి. విజయ్ ప్రసాద్, ఆనందపురం ఏం.పి.పి డాక్టర్ శారద ప్రియాంక, జడ్పిటిసి కోరాడ వెంకట్‌రావు, చందక సర్పంచ్ బంక శ్రీను ఎంపీటీసీ. వి. అప్పలనాయుడు, రైతులు సి.హెచ్.సి గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వం : జనసేన

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 88 వార్డ్, నరవలో ప్రధానమైన 18 సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో జనసేన పార్టీ ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టింది. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ రావు మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు కూడా ఈ ప్రభుత్వాలు తీర్చడం లేదని, ప్రజా ప్రతినిధులు అలసత్వం వలన ప్రజలకు కష్టాలు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో ఈ సమస్యలపై ప్రజా ఉద్యమాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం పై మరింత ఒత్తిడి తీసుకొని వస్తామన్నారు. స్థానిక నాయకులు వచ్చిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ అధికారపక్ష నాయకులు వైఫల్యం వల్ల గ్రామానికి రావలసిన అభివృద్ధి గాని మౌలిక వసతులు గాని ప్రభుత్వాలు ఏర్పాటు చేయటం లేదని ఆరోపించారు. జనసేన పార్టీ ద్వారా ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు సమస్యలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, స్థానిక నాయకులు గల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి సంవత్సరం కాలం ఉందని రాబోయే రోజుల్లో జనసేన ప్రభుత్వం వస్తుందని తెలిపారు. ఈ సంవత్సరకాలం సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వాలు స్పందిస్తే మంచిది లేదా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నాయుడు రాడిపంట రావు గవర శీను ప్రవీణ్ లింగం వాసు లింగం రమేష్ గోపి ప్రసాద్ కృష్ణ చిన్నారావు అశోక్ చలం అప్పలరాజు జనసైనికులు పాల్గొన్నారు.

శిశు మరణాలు అరికట్టడంలో అధికారులు చర్యలు శూన్యం

విశాలాంధ్ర - హుకుంపేట : శిశు మరణాలు అరికట్టడంలో అధికారులు చర్యలు అంతంత మాత్రమే ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టిన శిశు భరణాలు ఏదో మూలలో మృతవత సంభవి స్తూనే ఉన్నాయినీ. మరణాలు అరిక ట్టడంలో అధికారులు మాటలు మా త్రం కోటలు చాటుతున్నాయని అంటున్నారు. తప్ప తల్లిదండ్రుల కు కడుపు కోత మిగలటం తప్ప మరేమీ లేదునీ. వివిధ సంఘాల నాయకులు ఆవేదన చెందుతు న్నారు. ఈ సంఘటనకు సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హుకుంపేట మండలం గన్నేరు పుట్టు పంచాయతీ కోటగరు గ్రామని కి చెందిన గెమిలి రమణమ్మ రాజరా వులకు గత నెలలో మగ శిశు వు జన్మనిచ్చారు. శిశువు జన్మించిన నెల రోజుల తర్వాత శిశువునకు ఊపిరి సక్రమంగా అందక పోవడం తో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించటంతో విశాఖపట్నం కేజీహెచ్ తరలించాలని వైద్యులు సూచించారు. వైద్యులు సూచించిన మేరకు తల్లితండ్రులు శిశు వును విశాఖ కేజీ కు తరలించి సేవలంది స్తుండగా పరిస్థితి విషమించి ఆదివా రం తెల్లవారుజామున శిశువు మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. శిశు మృతితో గ్రామంలో తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు బోరున విలపిస్తున్నారు.

వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం : తెదేపా రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్



విశాలాంధ్ర - కొయ్యూరు : క్రీడలు మానసికోల్లాసంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహద పడతాయని తెదేపా రాష్ట్ర కార్యదర్శి జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని రేవళ్లు పంచాయతీలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో మండల వ్యాప్తంగా 18 టీంలు పాల్గొనగా ప్రథమ విజేతగా శాంతినగరం టీం , ద్వితీయ విజేతలుగా రేవళ్లు టీం నిలిచారు. బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు వ్యక్తుల మధ్య ప్రాంతాల మధ్య సంబంధ బాంధవ్యాలు మెరుగుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రసాద్ అభినందించారు. విజేతలైన విన్నర్ జట్టుకు పదివేల రూపాయలు రన్నర్ జట్టుకు 5 వేల రూపాయల నగదు బహుమతిని ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటలక్ష్మి కొయ్యూరు సర్పంచ్ బాలరాజు తెదేపా నేతలు అప్పలరాజు స్వామి అప్పన్న తదితర పలువురు పాల్గొన్నారు.

సన్మార్గ సాధక శతకం ... యువతకు మేలు



విశాలాంధ్ర - చోడవరం : సన్మార్గ సాధక శతకం పుస్తకావిష్కరణ ఆదివారం స్థానిక మదర్ థెరిస్సా పారా మెడికల్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. విశ్రాంత ప్రధానో పాధ్యాయులు పేరి వెంకట కృష్ణమూర్తి అధ్యక్షతన అతిథులుగా ప్రముఖ రచయితలు శ్రీనాథముని గోపాలాచార్యులు నండూరి రామకృష్ణ ముఖ్య అతిథులుగా విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు మల్లాది సోమేశ్వర శర్మ రచించినటువంటి సన్మార్గ సాధక శతకం పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. దారి తప్పుతున్న నేటి యువతకు సన్మార్గ సాధక శతకం ఎంతగానో ఉపకరిస్తుందని మదర్ థెరిసా కళాశాల డైరెక్టర్ ఏ.వి.ఎస్.వి.ఎస్. ప్రసాదరావు తెలిపారు. తల్లితండ్రులు, గురువులు, పెద్దల వద్ద భయ భక్తులు లేని నేటి ఆధునిక సమాజంలో యువత దారి తప్పి చెడు మార్గంలో నడుస్తున్నదని, ఇటువంటి సన్మార్గ పుస్తకాలు వారి జీవితాలుపై ప్రభావితం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసేందుకు రచనలు ఒక్కటే మార్గం కాదని, వాటిని పాఠశాలల్లో నేర్పించి, యువత సన్మార్గం వైపు అడుగులు వేసేలా మార్పులు రావాలని, భావిహిత సమాజ స్థాపనకు సహకరించాలన్నారు. ప్రముఖ వాఖ్యాత గంపా శ్రీదేవి సన్మార్గ సాధక శతకం గ్రంథ పద్యాల పై తమదైన శైలిలో వివరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు ఓరుగంటి రాంబాబు, దాడి వెంకట ముత్యాలు నాయుడు (వెంకటేష్), విశ్రాంత ఉపాధ్యాయులు కె.వి.జగన్నాథరావు, ఎల్.ముత్యాలు నాయుడు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

పర్యావరణ పరిరక్షణ పోర్టు ప్రథమ ప్రాధాన్యత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పర్యవరణ పరిరక్షణ పోర్టు అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ విశాఖపట్నం పోర్టు అధారిటీ అభివృద్ధి దిశగా పయనిస్తోందని పోర్ట్ చైర్మన్ తెలిపారు. పచ్చదనం పెంపొందించే విషయంలో విశాఖపట్నం పోర్టు ఎప్పుడూ ముందే ఉంటుంది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన పంచామృత్ కార్యక్రమాన్ని అవలంభించే దిశగా అడుగులు వేస్తోందన్నారు. 2030 నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు కేంద్ర పోర్టులు నౌకా జలరవాణా శాఖా మంత్రి శర్బానంద సోనోవాల్ విడుదల చేసిన హరిత్ సాగర్ గైడ్ లైన్స్ 2023 సూచీలను అనుసరించి పోర్టు మాస్టర్ ప్లాన్ ను రూపొందించే పనిలో ఉందన్నారు. విశాఖపట్నం పోర్టులో అవసరమైన దానికంటే ఎక్కువగా సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. పోర్టులో మరో 15 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాలికలు రూపొందిస్తోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని అవసరమైన భూమి కోసం సంప్రదింపులు చేస్తోందన్నారు. ఎల్ ఎన్ జి సీఎన్ జి మెథనాల్ ఎథనాల్ గ్రీన్ హైడ్రోజన్ ను వినియోగించడం ద్వారా కార్బన ఉద్గారాలను తగ్గించేలా పోర్టు ప్రణాలికలు రూపొందిస్తోంది.

10 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడం ద్వారా పోర్టు ఐఒసి సీఎన్ జి బంకరింగ్ సౌకర్యా లతో టై అప్ అవుతోందని, 116.04 కోట్ల రూపాయలతో నాలుగు కవర్డ్ స్టోరేజ్ యార్డ్ ల నిర్మాణానికి పోర్టు శ్రీకారం చుట్టింది. దీనిలో 2,94000 మెట్రిక్ టన్నుల సరుకును ఉంచేలా సెప్టెంబ్ 2023, మార్చ్ 2024 నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్గో స్టాక్స్ నుంచి డస్ట్ లేవకుండా ఉండేందుకు 100 ఎకరాలలో ఉన్న 8 కార్గో స్టోరేజ్ యార్డ్ లపై 221 వాటర్ స్ప్రింక్లర్స్ ద్వారా నిత్యం నీటిని వెదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిందని, 10 ఎంఎల్ డి నీటి శుద్ధి కేంద్రం అమలులో ఉంది మరో 5 ఎంఎల్డి నీటి శుద్ధి కేంద్రం నిర్మంచేందుకు ప్లానింగ్ లో ఉందన్నారు. 2022లో పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన చర్యలకు గానూ గ్రీన్ టెక్ ఎన్విరాన్ మెంట్ అవార్డును పొందిందన్నారు.

పెదముషిడివాడలో ఆగని దురాక్రమణలు

విశాలాంధ్ర - పరవాడ: అధికారం అండ ఉంటే ఏదైనా చేయవచ్చున్న దీమాతో పెదముసిడివాడలో కొందరు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా, విమర్శలు చేస్తున్నా, అధికారులు అడ్డుకుంటున్నా ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. ముఖ్యంగా ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే ఆక్రమించి విక్రయించడం ఇక్కడ పరిపాటిగా మారిపోయింది. ప్రశ్నించిన వారిని బెదిరించడం, గతంలో ఫలానా వారు ఆక్రమించినపుడు ఏం చేస్తున్నారంటూ గొడవలకు దిగుతూ భయాందోళనలు సృష్టిస్తున్నారు. పైగా రెవెన్యూ సిబ్బంది కూడా వారికి కొమ్ముకాయడంతో కొందరు అధికార పార్టీ నాయకులు గెడ్డవాగులను సైతం బహిరంగంగా ఆక్రమించి విక్రయిస్తున్నారు. అదికారులను కూడా ఎమ్మెల్యే మంత్రుల పేర్లు చెబుతూ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు కూడా చోద్యం చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం...

పెదముసిడివాడ రెవెన్యూలోలో పలు చోట్ల భారీగా ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. చేసుకుంటూనే ఉన్నాయి. దీంతో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ప్రస్తుతం సర్వేనెంబర్ 378లో గెడ్డవాగును ఆక్రమించి సుమారు నాలుగున్నర సెంట్ల స్థలంలో నిర్మాణం చేపడుతున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులకు పిర్యాదులు కూడా వెళు న్నాయి. ఈ క్రమంలో రెవెన్యూ సిబ్బంది స్థలాన్ని పరిశీలించి ఆక్రమణను అడ్డుకున్నారు. అయితే సిబ్బంది వెనుతిరిగిన వెంటనే అక్రమార్కులు తిరిగి నిర్మాణ పనులను ప్రారంభించారు. మరలా దీనిపై కొందరు స్పందనలో కూడా పిర్యాదు చేసారు. ఈ సారి మాత్రం పలు నాటకీయాల నడుమ వీఆర్వో అప్పారావు అక్రమార్కులతో ఒప్పందం కుదుర్చుకుని రెండు మూడు ఇటుకలు తొలగించి ఆక్రమణను కూల్చేసినట్లు ఉన్నతాధికారులను నమ్మించారు. కానీ ఆ అక్రమ నిర్మాణం మాత్రం శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం స్లాబ్ లెవెల్ వరకూ వెళ్లింది. అలాగే ఇదే రెవెన్యూ గండివానిపాలెంలో కూడా విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. సర్వే నెంబర్ 122లో గల ప్రభుత్వ స్థలంలో కొందరు నాయకులు ప్లాట్లు వేసి అమ్మకానికి సిద్ధమయ్యారు. గతంలో కూడా అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు మూడేసి సెంట్లు చొప్పున ప్లాట్లు వేసి అమ్ముకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇదే ప్రాంతంలో నకిలీ పట్టాలు కూడా బయటపడ్డాయి. ఈ అక్రమాలపై పలు కథనాలు వెలువడ్డాయి. అనేక పిర్యాదులూ వెళ్లాయి. కానీ అధికారులు మాత్రం ఈ అక్రమాలపై నోరు మెదపడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెదముసిడివాడలోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, నకిలీ పట్టాలపై విచారణ జరిపించి చర్యలు తీపుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోజు రోజుకు జనసేనకి పెరుగుతున్న ఆదరణ

విశాలాంధ్ర- రాంబిల్లి: మండలంలో రోజు రోజుకూ జనసేనకు ఆదరణ పెరుగుతుందనే చెప్పుకోవచ్చు. రోజూ ఎంతో కొంత మంది ఏదో ఒక గ్రామం నుంచి పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఆదివారం నాడు కుమ్మరాపల్లి గ్రామ అధ్యక్షులు జనసేన పార్టీ ధర్మ ఆధ్వర్యంలో సుమారు 20 మంది యువత జనసేన పార్టీలోకి చేరారు.వీరికి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నూతన కార్యకర్తలు మాట్లాడుతూ అధికార పార్టీ చేపడుతున్నటు వంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలను, కక్షపూరిత రాజకీయాలు చూసి ఓర్వలేక జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర, మండల పార్టీ ఇంచార్జ్ బయలపూడి శ్రీరామదాసు,సీనియర్ నాయకులు పైల రామునాయుడు, ప్రధాన కార్యదర్శి చోడపల్లి ప్రసాద్, పొట్నూరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలో ఆదివారం స్థానిక ఎస్సై శ్రీనివాసుమత్స్య పురం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇన్నోవా కారులో 24 కేజీల గంజాయితో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయిని తరలిస్తున్న ఒక ఇన్నోవా కారును, ముగ్గురు వ్యక్తులు పట్టుబడినట్లు తెలిపారు. ఒక వ్యక్తి కేరళకు చెందిన వాడు కాగా, రెండో వ్యక్తి కర్ణాటక బెంగళూరుకు చెందిన వ్యక్తిగా తెలిపారు. మరో వ్యక్తి సలమరంగి గ్రామము చెందినవారని ఆయన తెలిపారు. వారి దగ్గర నుండి ఒక కారు 28000 రూపాయలు మూడు మొబైల్ స్వాధీనం చేసుకుని ఆదివారం రిమాండ్ తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది సత్యనారాయణ. చిట్టిబాబు. సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ఉల్లివిందులమ్మ తల్లి పండుగ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో పెనుగొల్లు గ్రామంలో ఉల్లివిందులమ్మ అమ్మవారి పండుగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం పండుగ సందర్భంగా ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం భారీ బాణాసంచా కాల్చారు. సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అమ్మవారిని ఎంపీపీ కోన లోవ లక్ష్మి, మండల వైసీపీ కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసిలు దర్శించుకున్నారు.

పిడుగుపాటుకు గిరిజనుడు బలి

విశాలాంధ్ర - హుకుంపేట: పిడుగు పడిన శబ్దం తట్టుకోలేక ఓ గిరిజనుడు బలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి సమీపానగల చట్రాయి పుట్టు గ్రామంలో గోమంగి బుద్దు (56) అనే గిరిజనుడు పశువులను మేపడానికి తమ గ్రామానికి సమీపానగల కొండ ప్రాంతానికి వెళ్ళాడు. ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో పెద్ద పెద్దగా ఉరుములు, మెరుపులు తీవ్రమైన గాలులు వీస్తుండగా తమ ఇంటికి తొందరగా చేరుకోవాలని తాపత్రయంతో పరుగులు తీస్తున్న సమయంలో పెద్ద మెరుపులు తో తనకు సమీపంలో పిడుగుపడగా వాటి శబ్దానికి బుద్దు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ప్రధాన మార్గంలో ఈ సంఘటన జరగడం తో అదే దారిలో వెళ్తున్న కొంతమంది గమనించి అతనిని పరిశీలించగా అప్పటికే మృత్యువాత పడ్డాడు. మృతదేహాన్ని బంధువుల సహాయంతో ఇంటికి చేర్చారు. మృతి చెందిన బుద్ధుకు ఏకైక కుమారుడు ఉన్నా డు. ఈ సంఘటనతో గ్రామం తీవ్ర దుఃఖ సాగరంలో మునిగిపోయింది. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

18 నుంచి మోదకొండమ్మ పండగ

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు ఇందిరానగర్ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్స వములు సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బెహరా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బెహరా విజయ చైతన్య గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెహరా విజయ చైతన్య మాట్లాడుతూ గోపాలపట్నం ఇందిరానగర్ కొండపై వెలసియున్న ఆరాధ్య దేవత శ్రీ మోదకొండ అమ్మవారి పండుగ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈనెల 18, 19, 20 తేదీలలో అమ్మవారి పండుగ అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 92 వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, ఉల్లూరి ప్రకాష్, ఆలేటి సూరిబాబు, కోనేటి నూకరాజు, కడిమి రామకృష్ణ, మార్కండేయ రాజశేఖర్, దాసరి శ్రీను, శివాజీ, రవికుమార్ నాయుడు, అర్జున్, ఆలేటి ప్రకాష్, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, రాము పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ దుకాణాల వేలంపాట

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి దేవాలయం వద్ద షాపుల వేలంపాటను ఆదివారం ఆలయ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హల్వా షాపుకు నెలకి 27,500 రూపాయలు, పాన్ షాప్కు, హెటల్కు నెలకి 4,500 చొప్పున, కొబ్బరికాయల షాపుకు గతంలో ఉన్న కోటి అమ్మకే పాత ధరకే వేలంలో నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు గ్రామ పెద్దలు పుప్పాల అప్పలరాజు, శ్రీనాథ్ శ్రీనివాసరావు, వేమవరపు రామ ధర్మ ధర్మజ, భీమరిశెట్టి పైడినాయుడు, దేవాలయం కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. శ్రీ మోదకొండమ్మ వారి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ అనకా పల్లి జిల్లా నేత సూదికొండ మాణిక్యాలరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పటిష్టమైన రక్షణ చర్యలు లేకపోవడంతో ప్రభుత్వ భూ ములు ఇష్టానుసారంగా ఆక్రమణలకు గురవు తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు నివసిం చడానికి ఒక సెంటు భూమి కూడా దొరకడం లేదు గాని ఆర్థిక రాజ కీయ పలుకుబడి కలిగిన ఆక్రమణదారులు మాత్రం ఎకరాలకు ఎక రాలు ప్రభుత్వ భూములను తమ సొంత జాగీర్లుగా ఆక్రమించుకుం టున్నారని మాణిక్యాలరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణదారులు పట్ల కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ భూముల పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బాక్సింగ్ క్రీడాకారులకు పతకాలు

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు యమ్.ఐ.జి కాలనిలో ఉచిత మైక్ టైసన్ బాక్సింగ్ క్లబ్ బాలురు బాలికలు ఇటీవల గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాల మైదానంలో బొట్ట శంకర్ మెమోరియల్ జిల్లా స్థాయి బాక్సింగ్ సబ్ జూనియర్ బాలబాలికలు పోటీలలో, స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో బాక్సింగ్ పోటీలలో దినేష్(57-60కె.జి)కాంస్యం, శ్యామ్ కార్తిక్ (70-75కె.జి))కాంస్యం, అలేఖ్య (36-38కె.జి) రజతం, షర్మిల(38-40కె.జి) రజతం, ఏంజిలన(44-46కె.జి) రజతం, సాయిదివ్య(54-57కె.జి)కాంస్యం పతకాలు పొందారు. కోచ్ అలీ మాట్లాడుతూ వీరిని ద్రోణ చర్య అవార్డ్ గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో, ఆయన ఇచ్చిన ధైర్యం తో క్రీడల పట్ల పిల్లలు శిక్షణలో నైపుణ్యం చాటుతున్నారన్నారు. కోచ్ లు గణేష్, హరి, నవీన్ ,ప్రేమ్,సాయి,మార్టిన్,బైపిల్లి ప్రసాద్,అనంద్ తది తరులు అభినందించారు.

పిడుగుపాటుకు నాలుగు మేకలు మృతి

విశాలాంధ్ర - చింతపల్లి: పిడుగుపాటుకు నాలుగు మేక మృతి చెందిన సంఘటన మండలంలోని బెన్నవరం పంచాయతీ జీలుగుమెట్ట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఉదయం నుండి భీకరమైన ఎండ వేడిమి, ఉక్క తాపంతో ఉక్కిరి బిక్కిరి అయినా గిరిజనం మధ్యాహ్నం రెండు గంటలకు వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పుతో ఆకాశం మేఘావృతమై ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడమే గాక అక్కడక్కడ పిడుగులు పడడంతో బెన్నవరం పంచాయతీలోని జీలుగు మెట్ట గ్రామ సమీపంలో మేతకు వెళ్లిన మేకలు వర్షానికి చెట్ల కిందకు చేరగా పిడుగుపాటుకు ముర్ల. అప్పన్న అనే రైతుకు చెందిన మూడు మేకలు, ముర్ల చిన్నబ్బాయి అనే రైతుకు చెందిన ఒక మేక మృతి చెందాయి. ఈ సంఘటనతో మేకల పెంపకం పై ఆధారపడిన ముర్ల చిన్నబ్బాయి, అప్పన్న అనే రైతులకు సుమారు 30 వేల రూపాయల ఆర్థిక నష్టం సంభవించింది. దీంతో ప్రభుత్వమే తమను ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు అభ్యర్థిస్తున్నారు.

బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్స్‌కు సంఘీభావంగా ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం కోడిగంటి గోవిందరావు భవన్ లో ఆదివారం నిర్వహించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్ మంత్రి సాయి వెంకట లక్ష్మణరావు అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలపై అత్యాచారాలను నిరోధించడానికి, లైంగిక వేధింపులపై విచారించి శిక్ష విధించడానికి వీలుగా భారతీయ శిక్షణ స్మృతిలో పటిష్టమైన నియమ, నిబంధనలు ఉన్నాయని అన్నారు. మైనారిటీ తీరని బాలికలపై లైంగిక వేధింపులు జరిగే సందర్భంలో చట్టాలు మరింత కఠినంగా ఉన్నాయని అయినప్పటికీ భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యుడు, భారతీయ మల్ల యుద్ధ శిక్షణా కేంద్రం చైర్మన్ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ పై నెటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు ప్రభావతి మాట్లాడుతూ సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంటే తప్ప మోడీ సర్కార్ తన పార్లమెంటు సభ్యుడిపై కేసు నమోదు చేయలేదని నేటి వరకు అతనిని పదవి నుంచి తొలగించడం గాని కస్టడీలోకి తీసుకొని విచారించడం గాని జరగలేదని ఇది పూర్తిగా చట్ట విరుద్ధమైన చర్యని అన్నారు.

కార్యక్రమంలో న్యాయవాది ఐ. ఆర్. గంగాధర్, ఆంధ్రప్రదేశ్ కౌలుదారుల సంఘం నాయకులు ఏ.బాలకృష్ణ, న్యాయవాది కళావతి, కనిశెట్టి సురేష్ బాబు, న్యాయవాది గంట సురేష్, స్ఫూర్తి సంస్థ కార్యదర్శి శివాజీ, కార్మిక నాయకులు ఎం. మాధవరావు, కాళ్ళ తేలయ్య బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి సంతోష్, యువజన సంఘం నాయకులు వియ్యపు రాజు పాల్గొన్నారు. మహిళా రెజ్లర్స్ కు న్యాయం జరిగే వరకూ అనకాపల్లి పట్టణ కేంద్రంలో వివిధ ప్రజా సంఘాల నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి సమావేశంలో తీర్మానం చేశారు. అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి అజయ్ కుమార్ సంఘాల పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.

వైసీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

విశాలాంధ్ర - గొలుగొండ: వైసిపి పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఎవరి హయాంలో ఏ ఎల్ పురం గ్రామం అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమని టిడిపి పార్టీ మాజీ జడ్పిటిసి చిటికెలతారక వేణుగోపాల్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏ ఎల్ పురం ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో ఎటువంటి అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగలేదని ఆ సమయంలో వైసీపీ సర్పంచ్ నిధులు రోడ్లు వేయించమని చెప్పుకోవడం సిగ్గుచేటని వారన్నారు ఐదు సంవత్సరాల టిడిపి ప్రభుత్వ హాయములో అల్లూరి స్మృతి వనాన్ని ఏ స్థాయిలో అభివృద్ధి చేశారో అందరకు తెలిసినని జడ్పిటిసి అన్నారు. అలాగే గ్రామంలో 53 సీసీ రోడ్లు నాలుగు కమ్యూనిటీ భవనాలు పశువుల హాస్పిటల్ మరియు పంచాయతీ భవనం మసీదుకు ప్రహరీ వాల్ ముఖ్యంగా విద్యార్థులు చదువుకునేందుకు కంప్యూటర్ కంటైనర్ ఎడ్యుకేషన్ రాష్ట్రంలో 2వది ఇక్కడపాఠశాలలో ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ప్రస్తుతం దానికి కరెంట్ బిల్లు కట్టలేక మూలకు చేరిందన్నారు అలాగే మెయిన్ రోడ్ లో రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు బంగారం పేట గ్రామస్తులకు రైతులకు ఉపయోగపడే రోడ్డును 75 లక్షల రూపాయలతో నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఎల్ఈడీ లైట్లు కాంప్లెక్స్ భవనం ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశారని వారన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఏమి అభివృద్ధి చేశారో చర్చకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బొడ్డు జమీలు చిటికెల చిట్టిబాబు పాల్గొన్నారు

తాగునీటి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - పెదబయలు: గిరిజన గ్రామాల్లో త్రాగునీటి సౌకర్యం తక్షణమే కల్పించాలని, ప్రతి ఏడాది జాబ్ కావాలని విడుదల చేస్తామని చెప్పి మోసం చేసిన వైకాపా ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి స్పెషల్ డిఎస్సి తీయాలని జనసేన మండల అధ్యక్షుడు జాగరపు పవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ఉంటే గ్రామాలకు వెళ్లి ప్రజా సమస్యల కోసం అడిగి తెలుసుకుంటూ ఉంటే వైసీపీ ప్రజా ప్రతినిధులకు ఎందుకు మా మీద మీకు భయం పుట్టుకొస్తుందని ప్రశ్నించారు. మా జనసేన నాయకులు ప్రతి గిరిజన గ్రామాలకు సందర్శించినప్పుడు ప్రజలు వారి యొక్క కష్టాలు చెప్పుకుంటున్నారని, ఏ గ్రామానికి వెళ్లిన సంతోషాలతో నిండిన జీవితాలు లేవని, గిరిజన గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యాలు లేక నిండు గర్భిణీలు ప్రసవ వేదనతో డోలి మోతలు దగ్గరే పసిబిడ్డ, తల్లి బలవుతున్నారని ఆవేదన వ్యక్తం వేశారు. ఇటువంటి సమస్యలు మీ కంటికి కనిపించటం లేదా? మంచినీరు సదుపాయం లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని, స్వచ్ఛమైన నీరు లేక గ్రామస్తులు కలుషితమైన నీరు చిన్న, పెద్దలు తాగి విష జ్వరాలు, అనేక రోగులతో మరణిస్తున్నారన్నారు. ఇది వైసిపి ప్రతినిధులకు కనిపించడం లేదా? విద్య అనేది పూర్తిస్థాయిలో గిరిజన గ్రామాలకు అందటం లేదు చదువుకోటానికి సరైన పాఠశాల బిల్డింగ్స్ లేవన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మనోజ్ కుమార్, వెంకీ, మహేష్, చందు, హరీష్, మహి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సంఘాల నాయకులతో పని లేకుండా తూర్పు కాపు సర్టిఫికెట్లు

విశాలాంధ్ర - మాకవరపాలెం: సంఘాల నాయకులతో పని లేకుండా తూర్పు కాపు సర్టిఫికేట్లు మంజూరు చేస్తామని మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఈ సర్టిఫికెట్లను జారీ చేస్తామన్నారు. తూర్పు కాపు సంఘం సిఫార్సు లేఖలు ఉన్నా..లేకపోయినా గ్రామస్థాయిలో విచారణ జరిపి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సంఘం నాయకులు చెబితేనే సర్టిఫికెట్లు ఇస్తున్నామనడంతో వాస్తవం లేదన్నారు.

పది కేజీల గంజాయితో ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర - సీలేరు: కారులో గంజాయి తరలిస్తూ ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారని సీలేరు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ముందస్తు సమచారం మేరకు సీలేరు జెన్‌కో చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా దారకొండ నుంచి తెలంగాణ రిజిస్ట్రేషన్‌తో వస్తున్న కారును ఆపగా అందులో ఒక వ్యక్తిపారిపోయాడని చెప్పారు. దీంతో కారును తనిఖీ చేయగా పది కిలోల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు, రూ.650 నగదు ఉందన్నారు. వాటిని స్వాదీనం చేసుకొని కారులో ఉన్న ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో నలుగురు పరారీలో ఉన్నారని, వీరి కోసం గాలిస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఘనంగా ఏరువాక పౌర్ణమి కార్యక్రమం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండలంలో వెంకటాపురం గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం ఆధ్వర్యంలో తమ పశువులతో ఏరుపూసి దుక్కు దున్ని వ్యవసాయ కు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా అమలకంటి అబద్ధం మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం లో రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలు అమలు చేసారని తెలిపారు.

రైలు ప్రమాద క్షతగాత్రురాలికి పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఒరిస్సాలోని రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి భువనేశ్వర్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంతబొమ్మాలి మండలం ఎం కొత్తూరు గ్రామానికి చెందిన కె.రూపను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆమె ఎడమ చేతికి తీవ్ర గాయం అయిందని, చికిత్స చేయవలసిన అవసరం ఉంటుందని డాక్టర్లు అమర్నాథ్ కు చెప్పారు. అలాగే ఎడమ చేతికి కూడా తీవ్ర గాయం అయిందని తెలియజేశారు. పూజ ఆరోగ్య పరిస్థితిని గమనించిన మంత్రి అమర్నాథ్ వెంటనే ఆమెను విశాఖలోని అపోలో ఆసుపత్రికి తరలించాలని అధికారులను ఆదేశించారు.

మ్యాటర్ ఎరాపై ప్రత్యేకమైన ఆఫర్‌లు

విశాలాంధ్ర -విశాఖ సిటీ: సాంకేతిక ఆవిష్కరణ ల ఆధారిత స్టార్ట్ అప్ అయిన మేటర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అద్భుతమైన ఆఫర్‌లను పరిచయం చేసింది. తొలి ప్రీ బుక్ ఆఫర్‌లకు అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత, మేటర్ ఈ అవకాశాన్ని దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్‌లకు విస్తరిస్తోంది. విశేషమైన మేటర్ ఎరా పై 30 వేల ధర ప్రయోజనాన్ని అందిస్తుంది. మ్యాటర్ ఏరా కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, వాహనాన్ని విజయవంతంగా ముందస్తుగా బుక్ చేసుకునే వ్యక్తులకు జూన్‌లో ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ రైడ్‌లను అందిస్తుంది. ఈ పరిమిత-సమయ అవకాశం పర్యావరణ స్పృహ కలిగిన వ్యక్తులను ఆకర్షించడానికి ఉద్దేశించబడింది, వారు అత్యాధునిక సాంకేతికతను స్వీకరించడానికి ఆసక్తిగా ఉన్నారు, అదే సమయంలో హరిత భవిష్యత్తుకు చురుగ్గా సహకరిస్తారు.

అమెజాన్ నుంచి ఎకో పాప్ విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: దిగ్గజ ఈ కామర్స్ వేదిక అమెజాన్ నేడు స్మార్ట్ స్పీకర్ల ఈకో ఫ్యామిలీకి సరికొత్త జోడింపుగా సుమారు ఐదు వేల రూపాయల వద్ద ఎకో పా ప్ ను విడుదల చేసింది. ఇది పూర్తిగా కొత్త సెమీ-స్పియర్ ఫార్మ్ ఫ్యాక్టర్ కలిగి ఉండటంతో పాటుగా తెలుపు మరియు నలుపుతో పాటు, ఆకుపచ్చ మరియు ఊదా వంటి కొత్త రంగులలో అందుబాటులో ఉంది - ఇది ఏ ఇంటి సౌందర్యాన్ని అయినా పెంచుతుంది. ఎకో పాప్ యొక్క కస్టమ్-డిజైన్ చేయబడిన ఫ్రంట్ ఫేసింగ్ డైరెక్షనల్ స్పీకర్ పెద్దగా సౌండ్, సమతుల్యమైన బాస్ మరియు స్పష్టమైన గాత్రాన్ని అందిస్తుంది - ఇది బెడ్‌రూమ్, లివింగ్ రూమ్, పిల్లల గది లేదా మీరు ఇష్టపడే ఏదైనా ఇతర ప్రదేశానికి సరైన స్మార్ట్ స్పీకర్‌గా నిలుస్తుంది . సంగీతం ప్లే చేయడానికి, క్రికెట్ స్కోర్‌లను ట్రాక్ చేయడానికి, స్మార్ట్ లైట్లు మరియు ప్లగ్‌లను నియంత్రించడానికి, అలారాలు, రిమైండర్‌లను సెట్ చేయమని వినియోగదారులు ఆంగ్లం, హిందీ హింగ్లీష్‌లలో అలెక్స ని అడగవచ్చునని ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.